

RNI NO. TELTEL/2018/76342

# లోకంతీరు


సామాజిక, రాజకీయ దిన పత్రిక




నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల్ | శుక్రవారం | 11-07-2025 | పేజీలు : 04 | వెల : 2.00



## ఇసుక వే బిల్లుల సర్దుబాటు......




- వేబిల్లులలో తేదీలను దిద్దుతున్న అధికార యంత్రాంగం..?
- డీడీలు లేవు...? అధిక సంఖ్యలో వే బిల్లులు మంజూరు..?
- ఇసుక తవ్వినన్ని రోజులు అధికారుల నిర్లక్ష్యం?
- దోపిడిదారులకు ఆదాయం అధికారులకు ముడుపులు..?
- అక్రమాల నుంచి బయటపడడానికి... వే బిల్లులలో తేదీల మార్పు..?
- ఈ కుంభకోణం బయటపడేదెలా..?

**ఉమ్మడి నిజామాబాద్ ప్రతినిధి , జులై 10 ( లోకంతీరు ) :** ఒక సామాన్య పౌరుడు, తన ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ అనుమతి లేకుండా, ఒక ట్రాక్టర్ ఇసుక మంజీరా నది నుంచి తీసుకువస్తే, ఆ ట్రాక్టర్లు సీజ్ చేయడం, కేసులు పెట్టడం ఇది రెవెన్యూ శాఖ చేస్తున్న ఘనకార్యం. మరి రెవిన్యూ శాఖలోనే కాసులకు కక్కుర్తి పడి ఇసుక కోసం డీడీలు కట్టకుండానే, ఆ తాసిల్దార్ కార్యాలయం నుంచి వే బిల్లులు ఎలా ఇస్తారు ?అన్న ప్రశ్న తలెత్తుతుంది.మంజీరా నదిలో వారానికి రెండు రోజులు, లేక మూడు రోజులు రెండు గ్రామాలకు, లేక మూడు గ్రామాలకు మంజీరా నది నుంచి ఇసుక తలింపు అనుమతులు ఇస్తుంటారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. ఈ ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక అక్రమ దారి పడుతుంది. దీనికి ప్రత్యక్షంగా, పరోక్షంగా, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఆర్టీవో శాఖ, నిలుస్తున్నారు. కచ్చితంగా ట్రాక్టర్ ఇసుక తీసుకువెళ్లాలంటే ఒకొక్క ట్రాక్టర్కు 900 రూపాయల డిడి రూపంలో అందిస్తే ,ఇసుక తీసుకు వెళ్లడానికి అధికారులు అనుమతి ఇస్తారు. డిడి కట్టిన వాటికి మాత్రమే వే .బిల్లులు జారీ చేయవలసి ఉంటుంది. కానీ మంజీరా నది నుంచి డీడీలు కట్టకుండానే, ఒకే వే బిల్లు పై ట్రాక్టర్లు రెండు మూడు సార్లు ఇసుక తరలిస్తున్నారు. కనీసం పోలీస్ శాఖ గాని, ఆర్టీవో శాఖ గాని రోడ్డుపైకి వచ్చి, ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లకు, వే బిల్లులు ఉన్నాయా? డీడీలు కట్టారా? ట్రాక్టర్ కు ట్రాలీకి అనుమతులు ఉన్నాయా? అని చూడకుండా ప్రత్యక్షంగా అక్రమ రవాణాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఓ దినపత్రిక లో ,ఆ తాసిల్దార్ కు రోజుకు లక్ష,, అని శీర్షికతో వచ్చిన కథనానికి ఆ తాసిల్దార్ కార్యాలయంలో ఈ అక్రమ ఇసుక దందా వెనుక ఎవరెవరి? పాత్ర ఉందో వారు తమ అక్రమాలను తప్పించుకోవడానికి, ఇసుక రవాణా కోసం ఇచ్చిన వే బిల్లులను తేదీలలో మార్చడంలో నిమగ్నమైనారు. ఎవరైనా ఉన్నత అధికారులు వస్తే, తమ తప్పులు బయటపడకుండా ఉండడానికి ,ముందు జాగ్రత్తగా ఆ తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమ దందా. ఒకవైపు ఇసుక మాఫియా అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే... ఈ తాసిల్దార్ కార్యాలయానికి బంగారు బాతు గుడ్డులా పెద్ద ఎత్తున డబ్బులు వచ్చి పడుతున్నాయి. అసలు బాన్సువాడ నియోజకవర్గంలో ఏ ,ఏ మండలాల్లో, ఏ,ఏ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయి, వారు వాస్తవంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారా? అన్న విషయం పై సంబంధిత శాఖ అధికారులు, క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇసుక ఇవ్వడానికి అనుమతివ్వాలి. కానీ ఈ ప్రక్రియ అంతా పక్కనపెట్టి, అక్రమ సంపాదన వైపు ఆ తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే డీడీలు చెల్లించకుండానే వే బిల్లులు మంజూరు చేస్తున్నారు.ఇది ఇక్కడ భారీ ఎత్తున ఇసుక అనుమతిలో భారీ కుంభకోణం చోటు చేసుకుంటుంది. పెద్ద ఎత్తున ఆ తాసిల్దార్ కార్యాలయనికి డబ్బులు వచ్చి పడుతున్నాయి..?ఇది ఇలా ఉండగా బాన్స్వాడ నియోజకవర్గంలోని ఓ మండల కేంద్రానికి చెందిన బారాస నేతకు మంజీరా నది నుంచి ఇసుక అనుమతులు ఇస్తున్న సమయంలో, ఆ నేతకు వే బిల్లు చెల్లించకుండానే రోజుకు 30 ట్రాక్టర్ల పైగా ఇసుక తరలిస్తున్నారు. ఆ నేత టిప్పర్లలో నింపి ఒక టిప్పర్ 50 వేల రూపాయలు చొప్పున, మార్కెట్లో అమ్ముకొని ఆస్తులు కూడా పెట్టుకుంటున్నారు.దీంట్లో తాసిల్దార్ కు కొంత డబ్బులు ముట్టుతున్నాయి...? ఇంత భారీ ఎత్తున ఇసుక అనుమతుల్లో అక్రమాలు చోటు చేసుకుంటుంటే, భూగర్భ గనుల శాఖ కాని, ఆర్టీవో శాఖ గాని, ఖనిజ అభివృద్ధి సంస్థ గాని, మౌనం వెనుక దాగుడుమూతలు ఏమిటో? తెలియడం లేదు. ఇందిరమ్మ పేరిట అనుమతులు ఇస్తున్న ఇసుక, భారీగా అక్రమ బాట పడుతుంది. ఒకవైపు డీడీలు లేవు... మరొకవైపు ఒకే వే బిల్లుపై మూడు ,నాలుగు సార్లు ఇసుక అక్రమంగా తరలించుకుపోతున్నారు. అధికారులందరూ ఆఫీసులకే పరిమితం కావడంతో, కొంతమంది అధికారులకు ఇసుక దందా తమ ఆస్తులను రెట్టింపు చేస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడమే కాకుండా.. అక్రమ ఇసుక దందాకు సహకరిస్తున్న అధికారులపై సమగ్రంగా విచారణ జరిపి చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తాండూరు పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

### సీజనల్ వ్యాధులపై వైద్య సూచనలు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్, జూలై 10 ( లోకంతీరు ) :** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేసారు . వైద్య సిబ్బంది కి , వైద్యులకు సీజనల్ వ్యాధులపై తగిన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రసవాలను చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలోని లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు.తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని , దానికి తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే పాము, కుక్క కాటు మొదలైన వాటి మందులు, వ్యాధులు ప్రబలినప్పుడు తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేశారు. సంబంధించిన మందులు వివరాలను తెలుసుకున్నారు. అంతేకాకుండా జిల్లాలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని 24 గంటలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఏదైనా ప్రసూతి కి సంబంధించిన గర్భవతులు గానీ,ఇంకా అత్యవసర వైద్య సేవల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి కీటక జనత వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.వ్యాధుల ప్రభావిత గ్రామాలలో సకాలంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలనీ చెప్పారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ రెస్పాన్స్ టీం అదేవిధంగా ఉపకేంద్రంలలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ప్రతి ఆశా దగ్గర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు విధిగా పరీక్షలు చేయాలని, అదే విధంగా డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ మండల వైద్యాధికారులు, కోఆర్డినేషన్ మీటింగులు ఏర్పాటు చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటిది కమ్యూనికేషన్ ట్రాన్స్పోర్ట్ లేని గ్రామాలలో ఉన్న ఈ.డి.డి దగ్గర లో ఉన్న గర్భవతులను తరలించడానికి ప్రణాళికల సిద్ధం చేసుకోవాలన్నారు.అత్యవసర సేవలైన 108, 102 అంబులెన్స్ సర్వీస్ లను ఉపయోగించుకోవాలని తెలిపారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుండి జరిగే కుటుంబ సంక్షేమ కార్యక్రమాల పైన అవగాహన కల్పించాలన్నారు. తాతకాలిక పద్ధతులు, శాశ్వత పద్ధతుల గురించి అర్హులైన దంపతులకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

2లో

## పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థి జూనియర్ కళాశాలలో చేర్పించాలి

### ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న





**నిజామాబాద్ ,జులై 10 ( లోకంతీరు ) :** పదవ తరగతి పాసై ఏ జూనియర్ కళాశాలలో చేరని విద్యార్థిని, విద్యార్థులు అందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేట్లుగా ప్రతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులందరూ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఒడ్డెన్న ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంటర్ బోర్డు నుండి వచ్చిన జిల్లా ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న మాట్లాడారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో పాస్ అయిన ప్రతి విద్యార్థిని, విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీ ఒడ్డెన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో రెండు రోజుల నుండి పర్యటిస్తున్నారు. ప్రిన్సిపాల్ లు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అన్నిటిని సందర్శించి వివరాలను సేకరించాలని అన్నారు. ఏ విద్యార్థి ఎక్కడ చేరారు అనే సమాచారాన్ని తప్పనిసరిగా సేకరించాల్సి ఉంటుందని అన్నారు. ఇంకా ఏ కళాశాలలో చేరని విద్యార్థుల జాబితాను తయారు చేసుకుని వారందరినీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను పొందించుకొని ఇంటింటికి తిరిగి అడ్మిషన్ చేయాల్సి ఉంటుందని అన్నారు.అడ్మిషన్ ల డేటా మొత్తం ఆన్లైన్ లో ఎప్పటికపుడు నిక్షిప్తం చేయడం తో పాటు, అడ్మిషన్ ల ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని శ్రీ ఒడ్డెన్న ప్రిన్సిపాల్లను ఆదేశించారు.అడ్మిషన్ ల సంఖ్య పెంచడంతో పాటు వంద శాతం విద్యార్థుల హాజరు ఉండేట్లు కృషి చేయాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు.కళాశాలకు హాజరు కాని విద్యార్థి సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని శ్రీ ఒడ్డెన్న ఆదేశించారు.అడ్మిషన్లు అయిన ప్రతి విద్యార్థి యుడైస్

2లో

## బాలసదనం బాలలతో గడపాలి..!

- జిల్లా అధికారులు పుట్టినరోజు ఇతర సంతోషాలను..!
- పిల్లలతో సంతోషాన్ని పంచుకోవాలి..!
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి , జూలై 10 ( లోకంతీరు ) :** పుట్టినరోజు, పండగలు లేదా ఏదైనా ఇతర అకేషన్లలో బాలసదనం బాలలతో గడపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజలకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిస్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల బాల సదన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదనంలో ఉన్న వసతులు మరియు సౌకర్యాల గురించి ఆరా తీశారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాలు కనుక్కున్నారు. వారికి దుప్పట్లను అందించారు. అందరూ మంచిగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి వర్షాకాలం దృష్ట్యా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, దాతలు ఎవరైనా వారి పుట్టినరోజులకు, పండగలకు లేదా ముఖ్యమైన రోజులలో బాలసదనంకు వచ్చి పిల్లలతో సమయం గడపి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. కొత్త భవనం యొక్క కన్స్ట్రక్షన్ గురించి కాంట్రాక్టర్ తో మరియు పిఆర్ డిపార్ట్మెంట్ వారితో ఆరా తీశారు. త్వరగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సుపరిండెంట్ సంగమేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలం మంగళపాడ్ గ్రామంలో చెరువు షెల్టర్ మరమ్మత్తులు

**ఎడపల్లి , జూలై 10 ( లోకంతీరు ) :** ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలో గల కట్ట మైసమ్మ చెరువు నీటి తాకిడికి తూము అందులోనే ఇరుక్కుపోవడంతో చెరువు నీరు బయటకు రాకపోవడం వల్ల స్థానిక రైతులు బుధవారం నీటిపారుదల శాఖ బోధన్ ఏ ఈ కి వినతి పత్రం ఇవ్వగా వెంటనే స్పందించిన నీటి పాదల శాఖ ఏఈ మంగల్పాడ్

2లో

లోకంతీరు
RNI NO. TELTEL/2018/76342
నిజామాబాద్
కామారెడ్డి, అదిలాబాద్

నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల్ | శుక్రవారం | 11-07-2025 | పేజీలు : 04 | వెల : 2.00


( మొదటి పేజీ తరువాయి )

# పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థి జూనియర్ కళాశాలలో చేర్పించాలి

### ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న


రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో త్వరలో ప్రిన్సిపల్ లు నిర్వహించబోయే పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీ ఒడ్డెన్న ఆదేశించారు.కళాశాలలో ఫర్నిచర్ ఇతర మరమ్మతులు నిమిత్తం ఇంటర్ బోర్డు మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపాల్ లు తమ కళాశాలలో సమస్యలను జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారికి తెలియజేశారు.సమావేశంలో జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.అంతకుముందు ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.

# 'ఆయిల్ పామ్' రైతులకు బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేత




**నిజామాబాద్, జూలై 10( లోకంతీరు ) :**జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా గురువారం బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేశారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతులకు ప్రీ యునిక్ కంపెనీ తరపున ఈ పత్రాలను అందించారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 5600 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారని, ఈ సంవత్సరం 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చేతికి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోటయ్య క్యాంప్, కోనాపూర్‌లలో ఇందిరా మహిళా శక్తి సంబురాలపై కళాజాత ప్రదర్శనలు

**నిజామాబాద్, జూలై 10 ( లోకంతీరు ) :** వర్ని మండలం కోటయ్య క్యాంపు, కమ్మర్పల్లి మండలం కోనాపూర్ గ్రామాలలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమాలపై కళాజాత బృందాలు ప్రదర్శనలు నిర్వహించాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా సాధికారత సంబురాలలో భాగంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.పద్మశ్రీల నేతృత్వంలో సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

# గురు పౌర్ణమి సందర్భంగా వేద పాఠశాలలోని గురువులందరికి సన్మానం



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ , జూలై 10 ( లోకంతీరు ) :** గురు పౌర్ణమి పురస్కరించుకొని బెల్లంపల్లి బిజెపి నాయకురాలు నల్లుల సంగీత ఆధ్వర్యంలో వేద పాఠశాలలోని గురువులందరికి శాలువాతో సత్కరించడం జరిగింది.

( మొదటి పేజీ తరువాయి )

# ఎడపల్లి మండలం మంగళపాడ్ గ్రామంలో చెరువు షెల్టర్ మరమ్మత్తులు




గ్రామంలో తూము మరమ్మత్తులు చేపట్టి నీటిని విడుదల చేయాలని విన్నవి%శీ% చారు కట్టకింద పంట పొలాలకు నీరు అవసరం ఉందని విజ్ఞప్తి చేయగా నీటిపారుదల శాఖ ఏఈ విశాల్ స్పందించి గురువారం నీటి పారుదల శాఖ సిబ్బందితో చెరువు తూము షెల్టర్ కు మరమ్మత్తులు చేపట్టి రైతులకు తూము ద్వారా పంట పొలాలకు సాగు నీటిని విడుదల చేయించారు దీంతో స్థానిక రైతులు బండ లింగారెడ్డి దెగ్లూరు సుమన్ ఆర్ పోశెట్టి కమ్మరి సుదర్శన్ అరుగుల నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు నీటిపారుదల శాఖ ఏఈ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఇంటికి ఐదు మొక్కలు పంపిణీ కార్యక్రమం



**ఎడపల్లి , జూలై 10 ( లోకంతీరు ) :** ప్రతి ఒక్కరు తమ వంతుగా ఐదు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకున్నట్లయితే మొక్కలు పెరిగి మానవ మనుగడకెంతో దోహదపడతాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి అన్నారుఎడపల్లి మండలంమంగల్ పహాడ్ గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారునర్సరీ కేంద్రంలో వివిధ రకాలవిత్తనాలు నాటి అవిపెరిగి పెద్దవి కావడంతో మొక్కలను గురువారం స్థానికులకు పంపిణీ చేశారురకరకాల పూల మొక్కలతోపాటు నిమ్మ ఉసిరి దానిమ్మ జామ ఆయ రకాల పండ్లపూల మొక్కలను పంపిణీ చేశారు మొక్కలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణంలో నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు గ్రామంలోని ప్రతి ఇంటికి ఐదు మొక్కలు చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అధికారికంగా ప్రభుత్వం చేపట్టనున్న వనమోత్సవ (హారితహారం)కార్యక్రమంలో గ్రామ పెద్దలయువకులమహిళల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలో అలాగే రోడ్లకు ఇరువైపులా ఉపాధి హామీ పనుల కింద మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారుకార్యక్రమంలోగ్రామ పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ బండ మనోహర్ కారోబార్ పద్మావతితాజా మాజి ఉప సర్పంచ్ కుంటశ్రీనివాస్ చేపూరి శంకరగౌడ్ గుమ్ముల సాయిలుమహిళలు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు అప్పుల బాధతో మనస్థాపానికి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య




**ఎడపల్లి , జూలై 10 ( లోకంతీరు ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని గురువారం చోటుచేసుకుంది.స్థానికులు ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయిఎడపల్లి గ్రామానికి చెందిన జడల భూమయ్య (55)అనే వ్యక్తికి కూతురు కొడుకు (పిల్లలు) ఉన్నారు.పెళ్లిళ్లకు ఆయన అప్పులు అధికంగా కావడంతో పాటు ఇంటి ఆర్థిక పరిస్థితులు బాగా లేక మనస్థాపానికి గురై ఎడపల్లి లోని పులి చెరువు పక్కనే ఉన్న వేప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారుమృతుని భార్య జడల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాలరమ తెలిపారు.

# ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల ఇన్చార్జిని సన్మానించి న బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా , జూలై 10 ( లోకంతీరు ) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల ఇన్చార్జిగా గౌరవ శ్రీ అనిల్ కుమార్ యాదవ్(రాజ్యసభ సభ్యులు) నియామకులైన సందర్భంగా గురువారం రోజు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు గాంధీ భవన్లో బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు అతన్ని శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ముచ్చర్ల మల్లయ్య (పట్టణ అధ్యక్షుడు), మేకల శ్రీనివాస్ (ఎస్సీ సెల్ జిల్లా నాయకులు), బండి రాము (కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు), లెంకల శ్రీనివాస్ (ఉపాధ్యక్షులు) ,తాళ్ళ కృష్ణ మోహన్ (సీనియర్ నాయకుడు), మ్యాదరి శ్రీధర్ (ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు) పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న తాండూర్ మండల్ ఆటో డ్రైవర్



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ , జూలై 10 ( లోకంతీరు ) :** మంచిర్యాల జిల్లా తాండూర్ బస్టాండ్ నుండి బెల్లంపల్లికి ప్రయాణించే క్రమంలో సూరమ్మ అనే మహిళా ప్రయాణికురాలు తన చేతి పర్స్ ను బుధవారం రోజు న భీమేష్ అనే ఆటో డ్రైవర్ ఆటోలో మర్చిపోయి దిగి వెళ్లిపోయింది. విషయాన్నీ గమనించిన ఆటో డ్రైవర్ భీమేష్ పర్సులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా గురువారం ఉదయం ప్రయాణికురాలుకు ఫోన్ చేసి పర్సును ,అందులో ఉన్న డబ్బులు తాండూర్ బస్టాండ్ ఆటో స్టాండ్ అధ్యక్షుడు డోలి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో తిరిగి ఆమెకు అప్పగించడం జరిగింది. నిజాయితీ చాటుకున్న ఆటో కార్మికున్ని తాండూర్ మండల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ భాషా మరియు తోటి ఆటో డ్రైవర్ లు స్థానికులు అభినందించారు.

# పలు డివిజన్ల లో కమిషనర్ పారిశుద్యం పనుల తనిఖీ




**నిజామాబాద్ అర్బన్ , జులై 10 ( లోకంతీరు ) :** ఆరోగ్యమే మహా భాగ్యమని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్. దిలీప్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రైసింగ్ వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా "ఒక మార్పు- అభివృద్ధికి మలుపు " కార్యక్రమం లో కమిషనర్ తో పాటు ఇతర అధికారులు గురువారం 35,47,9,33,54 డివిజన్ల పరిధిల్లో వున్న ఆర్య నగర్, వినాయక్ నగర్ రోడ్, ఆర్ ఆర్ చ చౌరస్తా, ఖిల్లా రోడ్, బోధన్ రోడ్, కొజా కాలనీ, గాంధీ, హమాల్ వాడి, వీక్లీ బజార్ వేణు మాల్ రోడ్ల లోని పారిశుధ్య పనులను,మిగితా ఆన్ గోయింగ్ పనులను, అంతర్ గత రోడ్లను కమిషనర్ తోటి అధికారులతో కలసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అలాగే రోడ్ల లో నిల్వ వున్న వర్షం నీటిని, కల్వర్థుల లో పెరుకపోయిన చెత్త ను వెంటది వెంటనే శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను, సానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటేషన్ కార్మికులను ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, న్యూ మోనియా వ్యాధులు ప్రజలకు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.పరిసరాలు శుభ్రం చేశాక ఆంటీ లార్వాలు స్ప్రే చేయాలని ఆదేశించారు. కమిషనర్ దిలీప్ కుమార్ వెంట డిప్యూటీ కమిషనర్ రవి బాబు, సానిటరీ సూపర్ వైజర్ సాజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మానిక్ బండార్ జడ్పి స్కూల్‌లో అవగాహన కార్యక్రమం





**నిజామాబాద్ , జులై 10 ( లోకంతీరు ) :** తడి పొడి చెత్త పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం గురువారం మా నిక్ బండార్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మానవహారం గా ఏర్పడి చెత్త చెదారం పై మున్సిపల్ అధికారులు సవివరంగా వివరించారు. కార్యక్రమం లో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవి బాబు సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

లోకంతీరు

RNI NO. TELTEL/2018/76342

నిజామాబాద్
కామారెడ్డి, అదిలాబాద్



నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల్ | శుక్రవారం | 11-07-2025 | పేజీలు : 04 | వెల : 2.00

# గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురుః సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః

## నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ






**నిజామాబాద్ జులై 10 (లోకంతీరు) :** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మల్లారంలో ఉన్న శ్రీ లింగేశ్వర ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమాధిపతి పూజ్య శ్రీ పిట్ల కృష్ణమహారాజ్ గురూజీని దర్శించుకొని వారి ఆశీర్వాదాలను పొందారు.అనంతరం దత్త గుడి, నిరుకొండ హనుమాన్, పలు దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తిని గురువులుగా భావిస్తాం అన్నారు.ప్రతి వ్యక్తికి మొదటి గురువులు వారి తల్లి తండ్రులే అని అన్నారు.సనాతన హిందూ ధర్మంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః? గురుః సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః అంటుగురువులను త్రిమూర్తులతో సమానంగా కొలవడం జరుగుతుందన్నారు.గురుపౌర్ణమి పర్వదినం గురువులకు కృతజ్ఞతలు చెప్పే రోజు మాత్రమే కాకుండా, విజ్ఞానాన్ని, సంస్కారాన్ని మరియు ఆధ్యాత్మికతను విశ్వసించేవారి కోసం గొప్ప అనుభూతిని కలిగించే దినం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ శివునూరు, శ్రీధర్, సతీష్, బాబీ సింగ్, నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఐ.టీ.ఐ శిక్షణతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- కలెక్టర్ తో కలిసి ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ను సందర్శించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్, జులై 10 ( లోకంతీరు ) :** విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణ సంస్థలను నిరుద్యోగ, యువతీ యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం నిజామాబాద్ పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐను సందర్శించారు. టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్టెనో తదితర ట్రేడ్ లకు సంబంధించిన వర్క్ షాప్ లు, తరగతులకు వెళ్లి నిశిత పరిశీలన జరిపారు. వివిధ ట్రేడ్ లలో అందిస్తున్న శిక్షణ తీరు గురించి, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాల గురించి ప్రిన్సిపాల్ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ.టి.ఐ లలో చేరిన వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో మమేకమై, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి వాకబు చేశారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వీటికి అనుసంధానంగా నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అధునాతన కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను కూడా ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు. ఐటిఐ లలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రైల్వే, బీడీఎల్, మిధాని వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, సొంతగా పరిశ్రమలు స్థాపించుకునేందుకు, ప్రైవేట్ రంగంలో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, యువతలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచాలని కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు నేరుగా ఐ.టి.ఐ లలో ప్రవేశాలు పొంది, తాము ఎంచుకున్న కోర్సులలో శిక్షణ పొంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్ మెంట్ ల కోసం టాటా వంటి ప్రముఖ కంపెనీలతో కూడా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఐ.టి.ఐ ఇన్స్ట్రక్టర్ లు ఉన్నారు.





# డంపింగ్ యార్డ్ లో ఫర్టిలైజర్ తయారీ వేగవంతం చేయాలి




**నిజామాబాద్ , జులై 10 ( లోకంతీరు ) :** నాగారం లో వున్న డంపింగ్ యార్డ్ లో ప్రతి రోజు సేకరించిన చెత్త చెదారం తో ఎరువుల ప్రాసె సింగ్ ను వేగవంతం చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్. దిలీప్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి సిడిఎంఎ టి. కె. శ్రీదేవి రాష్ట్ర వ్యాప్తంగా అందరు కమిషనర్ ల తో డంపింగ్ యార్డ్ నిర్వహించిన జూమ్ మీటింగ్ లో భాగంగా డంపింగ్ యార్డ్ వద్ద వున్న కమిషనర్ జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ,లైవ్ బయో మైనింగ్ ప్రక్రియ ను పరిశీలించడానికి డంపింగ్ యార్డ్ కు వచ్చానని తెలిపారు. అలాగే వ్యర్థలను రోజుల పాటు ప్రాస్సెసింగ్ చేయకుండా ఉండవద్దని సంబంధిత సిబ్బందికి నొక్కి చెప్పారు. తడి పొడి చెత్తను వెంటనే వేర్వేరు చేసి జాప్యం చేయకుండా ఎరువుల తయారీని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ రవి బాబు,అసిస్టెంట్ కమిషనర్, ఏఇ లు, సానిటరీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ వంశీ గడ్డం చీఫ్ సెక్రటరీకి లేఖ

- స్పందించిన పెద్దపల్లి కలెక్టర్ కొయ శ్రీహర్ష



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ,జూలై 10 ( లోకంతీరు ) :** పెద్దపల్లి జిల్లా లో ప్రోటోకాల్ అమలు కాకపోవడం పై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఢిల్లీలోని చీఫ్ సెక్రటరీకి లేఖ రాయడంతో జిల్లా పరిపాలన నా యంత్రాంగం వేగవంతమైన చర్యలు చేపట్టబడ్డాయని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లేఖలో, ఎంపీ ప్రోటోకాల్ ఎందుకు పాటించబడటం లేదని ప్రశ్నిస్తూ, ఈ అంశంపై వ్రాతపూర్వక సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలోని చీఫ్ సెక్రటరీకి లేఖకు స్పందించిన జిల్లా కలెక్టర్ కొయ శ్రీహర్ష, గతంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకొని , ఇకపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉ ండేందుకు విభాగాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.


# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే ఇవ్వాలని బెల్లంపల్లి ఆర్.డి.ఒ కు వినతి పత్రం

## బి.జె.పి అధ్వర్యంలో ఇండ్ల పట్టాలు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా , జూలై 10 ( లోకంతీరు ) :** బి .జె . పి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో ఇండ్ల పట్టాలు మరియు ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలని బెల్లంపల్లి ఆర్.డి.ఒ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి , అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో సుమారు 100.సంవత్సరాలుగా నివసిస్తున్న 34 వార్డుల ప్రజలందరి చిరకాల కోరిక ఇళ్ల పట్టాలు. ఈ ఇళ్ల పట్టాల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు వాటి ఊసే లేకుండా పోయింది. గత బి .ఆర్. ఎస్ ప్రభుత్వం అనేకసార్లు ఇళ్ల పట్టాల కోసం డీడీలు కట్టించి చాలా సార్లు తిప్పించడం జరుగుతుంది. కానీ ఇళ్ల పట్టాలూ రావడం లేదు.అంతేకాకుండా అర్హులు అని చెప్పి వార్డుకి 25 మంది చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని జాబితా సిద్ధం చేశామన్నారు, కానీ ఏ వార్డులో కూడా ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేకుండా పోయింది. కావున స్థానిక ఎమ్మెల్యే అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపించి ఇప్పించ వలసిన బాధ్యత వారిపై ఉంది కావున వెంటనే స్పందించి మంజూరు చేయగలరని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొని రాజుల అరవింద్, తాండూరు మండల ఇన్చార్జ్ మద్దర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేల్పుల రాజయ్య ,వడ్నాలస్వామి, జీదుల రాములు, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ ,పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్, ఎర్రోజు శ్రీనివాస్ పుల్లే ,ప్రశాంత్ తోటపల్లి ,ఓం సాయి కోదాటి కళావతి ,రాఫిల్ పుల్లూరి రాము కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి చేసిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది పోలీస్ కమీషనర్ వెల్లడి



**ఎడపల్లి , జూలై 10 ( లోకంతీరు ) :** గౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్యఐపీఎస్ గారిఆదేశాల మేరకు బోధన్ రూరల్ మండలంలోని ఫతేపూర్ గ్రామ శివారులో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకుని దానికి ఒక మనిషిని కాపలా పెట్టి సాలూరు గ్రామానికి చెందిన ఇలియాజ్ అను వ్యక్తి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై నిన్న తేదీ 9.7.2025 నాడు రాత్రి అందాజ 9 గంటల ప్రాంతంలో అట్టి రేకుల షెడ్డులో పేకాట ఆడుతున్న వారిపై సీసీస్ అసిపి నాగేంద్ర చారి గారి ఆధ్వర్యంలో రవి కుమార్ సీసీస్ ఇన్స్పెక్టర్ రైడ్ చేసి పేకాట ఆడిపిస్తున్న ఇలియాస్ తో సహా సాలూర గ్రామానికి చెందిన నాబాజ్, ప్రతాప్ రెడ్డి, మెట్ పల్లికి చెందిన చేని రవీందర్ రానంపల్లి కి చెందిన షేక్ హుస్సేన్ అనువారిని పట్టుకొనగా, యూసుప్ శివసాయిసుభాష్ రెడ్డిప్రమోద్ అనువారు పారిపోవడం జరిగింది పట్టుబడిన వారి వద్ద నుండి 1,30,680/- రూపాయలు మరియు 5 బైకులు, 9 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వారిని మరియు స్వాధీన సొత్తును బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించి, వారిపై కేసు నమోదు చేయడం జరిగిందిపారిపోయిన వారిని పట్టుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేయడం జరుగుతుందిపేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసిన వారిలో నిజామాబాద్ సిసిఎస్ సిఐ రవికుమార్ ఎస్సై విట్టల్ హెడ్ కానిస్టేబుల్ గిరి కానిస్టేబుల్స్ సుభాష్ మరియు నరేష్ లు పాల్గొన్నారు.

# లోకంతీరు

RNI NO. TELTEL/2018/76342

నిజామాబాద్
కామారెడ్డి, అదిలాబాద్



నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల్ | శుక్రవారం | 11-07-2025 | పేజీలు : 04 | వెల : 2.00






# కార్పొరేషన్‌లో హఠాత్తుగా పలువురి అధికారుల బదిలీలు

**నిజామాబాద్ అర్బన్ , జులై 10 ( లోకంతీరు ) :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో గురువారం రాత్రి పలువురు అధికారులను అంతర్గత బదిలీ చేస్తూ మున్సిపల్ కమిషనర్ ఎస్. దిలీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలోని ఐదవ జోన్ ఇంచార్జి గా కొనసాగిన సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖయ్యుమ్ ముస్తాఖీమ్ కు ఇంచార్జి రెవెన్యూ ఆఫీసర్ గా,మెయిన్ ఆఫీస్ మినిస్టీరియల్ స్టాఫ్ అండ్ ఎగ్జిక్యూటివ్ సి1 సెక్షన్ లో వున్న సీనియర్ అసిస్టెంట్ ఎస్. అశ్విని ని సేమ్ పోస్టింగ్,ఎఫ్ –3 సెక్షన్ అసిస్టెంట్ గా వున్న సీనియర్ అసిస్టెంట్ టి. శ్యామయ్య ను శానిటేషన్(పబ్లిక్ టాయిలెట్స్, డీజిల్ బిల్స్) అనిమల్ బర్త్ కంట్రోల్ విభానికి,ఎఫ్ –2 అండ్ ఎఫ్ –3 సెక్షన్లో కొనసాగిన సీనియర్ అసిస్టెంట్ టి. విజయ్ సింగ్ ను ఎఫ్ –1 శానిటేషన్ రెగ్యులర్ ఎంప్లాయిస్ సెక్షన్ కు ఎఫ్ –2 సెక్షన్ అసిస్టెంట్ గా వున్న సీనియర్ అసిస్టెంట్ కె. స్వప్న ను ఎఫ్ –2,ఎఫ్ 3 సెక్షన్స్ శానిటేషన్ సెక్షన్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ విభాగానికి,మెప్మా సెక్షన్ లో వున్న సీనియర్ అసిస్టెంట్ బి. రాజేశ్వరి ని రెవెన్యూ సెక్షన్ కు జోన్–1 ఇంచార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా వున్న సీనియర్ అసిస్టెంట్ బి. బాలిరెడ్డి ని బర్త్ అండ్ డెత్ సెక్షన్ కు,జోన్ –3 ఇంచార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా వున్న సీనియర్ అసిస్టెంట్ ఈ.గంగమల్లును ఈ –4 పెన్షన్ సెక్షన్ కు, సీనియర్ అసిస్టెంట్ బి. దిలీప్,సీనియర్ అసిస్టెంట్ బి.మోహన్, ఎస్. దిలీప్ సీనియర్ అసిస్టెంట్ ను జోన్ –1 రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా,జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ నోహిత్ ను రెవెన్యూ సెక్షన్ కు,రెవెన్యూ సెక్షన్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఎఫ్–1 సెక్షన్ కు కె. సాయి కుమార్ ను, జూనియర్ అసిస్టెంట్ వున్న అతన్ని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, అల్ కోర్టు కేసులు,ఎఫ్–1 సెక్షన్ లో పని చేస్తున్న కె. ప్రమీల ను 11 వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ గా మెప్మా సెక్షన్లో కొనసాగుతున్న జూనియర్ అసిస్టెంట్ కె. అశోక్ ను ఎఫ్–1 సెక్షన్ అసిస్టెంట్ గా ఎఫ్–1 సెక్షన్ లో పని చేసిన లో వర్డ్ ఆఫీసర్ గా పని చేసిన ఎం. గంగభవాని ని ఎఫ్–2 సెక్షన్ అసిస్టెంట్ గా అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్ లో కమిషన ర్ ఆకస్మికంగా బదిలీ చేశారు.ఈ సడన్ బదిలీలపై కార్పొరేషన్ లో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది.

## మంచిర్యాల జిల్లా ప్రజలకు మంత్రి వివేక్ వెంకటస్వామి అప్రమత్తతా సూచనలు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ , జూలై 10 ( లోకంతీరు ) :** మంచిర్యాల జిల్లా పరిధిలో అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పత్రికా ప్రకటనలో సూచించారు.ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణహిత నది తీవ్ర ఉధృతంగా ప్రవహిస్తుండటంతో లిగోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి వరద పరిస్థితేలా ఉందో సమీక్షించిన మంత్రి లిరెవిన్యూ మరియు పోలీస్ శాఖల అధికారులకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.“ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా, అత్యవసర సమయంలో నన్ను నేరుగా సంప్రదించవచ్చు” అంటూ తన వ్యక్తిగత నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని మంత్రి తెలిపారు.


## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మిక వర్గానికి టీయూసీఐ విప్లవ జేజేలు




**నిజామాబాద్ ,జులై 10 ( లోకంతీరు ) :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి, శ్రామిక భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల జేఏసీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపును జయప్రదం చేసిన జిల్లాలోని కార్మిక వర్గానికి టీయూసీఐ జిల్లా కమిటీ తరపున విప్లవ జేజేలు తెలియజేస్తున్నామన్నారు. నిన్న దేశవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మందికి పైగా కార్మికులు సార్వత్రిక సమ్మెలో ఉత్సాహంగా పాల్గొని కార్మికశక్తిని తెలియజేశారన్నారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి కార్మిక వ్యతిరేక 04 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలని, పనిగంటల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ప్రెస్ మీట్ లో టీయూసీఐ జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి, జిల్లా నాయకులు కిరణ్, రవికుమార్ లు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే దాబాలపై టాస్క్ ఫోర్స్ దాడులు


### – పోలీస్ కమీషనర్ వెల్లడి







**నిజామాబాద్ ,జులై 10 ( లోకంతీరు ) :** నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాదు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు ఎస్సై గోవింద్ మరియు సిబ్బంది కలిసి మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గల నేషనల్ హైవే పై ఆర్ఎన్‌యమ్ ధాబాయందు ఎలాంటి అనుమతి లేకుండా మద్యం సిట్టింగ్ అనుమతిస్తున్నందున ధాబా హోటల్ పై టీచర్స్ 750 ఎమ్‌ల్, మాగ్నమ్ 750 ఎమ్ఎల్ ఐకానిక్ లిక్కర్ –1, కింగ్ ఫ్రెషర్ బీర్ –1 లను స్వాధీనపరచుకొని ఆర్ఎన్‌యమ్ దాబా ఓనరు రొయ్యల నాగభూషణంను మరియు సీజ్ చేసిన మద్యాన్ని తదుపరి చర్య నిమిత్తం మోర్తాడ్ ఎస్‌హెచ్‌ఓ కు అప్పగించనైనది అదేవిధంగా వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గల నేషనల్ హైవే పై మయూరి ధాబాయందు ఎలాంటి అనుమతి లేకుండా మద్యం సిట్టింగ్ అనుమతిస్తున్నందున ధాబా హోటల్ పై రైడ్ చేసి టీచర్స్ 750 ఎమ్‌ల–1, 100పైపర్ 750ఎమ్‌ల్–1,కింగ్ ఫ్రెషర్ బీర్ –1 స్వాధీనపరచుకొని మయూరి దాబా ఓనరు అగ్గు మైపాల్ మరియు సీజ్ చేసిన మద్యాన్ని తదుపరి చర్య నిమిత్తం వేల్పూర్ ఎస్‌హెచ్‌ఓ కు అప్పగించనైనది.


అభిలాశా అభినవ్ గారికి

స్వాగతం... సుస్వాగతం...

బోసి గ్రామస్తులు.. మండలం తానూర్, నిర్మల్ జిల్లా







For Aads Contact
99126 41934,9440267861